# పదహారు పాదాల దీపం

—దేవిప్రియ

నేను
దీపాన్నయితే, నాకు పదహారు పాదాలు
నాగరికత నరాల్లోకి
నడిచి వెళ్ళడానికి—
నేను
గీతాన్నయితే నాకు పదహారు పాదాలు
క్షుభిత హృదయ భారాన్ని
మోసుకు పోడానికి—
నేను
నదినైతే నాకు అసంఖ్యాకంగా అలల
పాదాలు
తీరం వైపు త్వరత్వరగా తరలి
పోడానికి —
నేను
మనిషినైతే—
సంవత్సరాలే నా పాదాలు,
అనాది అరణ్యాల మీదుగా
నెత్తురోడుస్తూ నడిచి వెళ్ళిన పాదాలు,
అంధకార గుహాంతర్భాగాల్లో
జంతు అస్థిపంజరాల మీద
నిలుచుని నిద్రపోయిన పాదాలు,
శిలాయుధాలతో
శిరసులు బద్దలు కొట్టుకున్న పాదాలు,
ప్రకృతి బీభత్సం ముందు
ప్రశ్న తెలియక మోకరిల్లిన పాదాలు,
తోడేళ్ళని తోలుకొచ్చి
తోలు వలిచి చుట్టుకున్న పాదాలు,
సముద్ర జలాలతో
సంగమించిన పాదాలు
ఆకాశాలని
వంగదీసిన పాదాలు,
పర్వతాలను కృంగదీసిన పాదాలు,
దండయాత్రలు చేసిన పాదాలు
దండియాత్రల్లో దండగైన పాదాలు
మాటాడని పాదాలు
వేటాడిన పాదాలు,—
నా పాదాలు యిప్పుడు
సామాజిక న్యాయ వాదాలు—
సంపూర్ణ మానవ చైతన్య నినాదాలు
నా పాదాలు—
నేను
గీత దీపాన్నయితే
నా ప్రతి పాదానికీ
పదహారు పాదాలు!





# కళామతల్లి ఏడ్చింది

కోరుకొండ సత్యానంద్

అతనొక చిత్రకారుడు. పేరుప్రతిష్ఠలు లేని చేయితిరిగిన చిత్రకారుడు. అతని చిత్రాల్లో గోపాలకృష్ణుని మురళీగానం లేదు. గోపికల అలకాలు లేవు. నవనవలాడే ఒంపుసొంపుల్తో గువ్వలా ఒదిగిపోయి కూర్చున్న అర్ధనగ్న సుందరి లేదు. జాబిల్లి చల్లని వెన్నెలతో మత్తెక్కి, మైమరచి ప్రియునివైపు బరువైన కళ్ళతో ఓరచూపు చూసే యవ్వనాంగి లేదు. అలనాటి వైభవాన్ని, పౌరుషాన్ని, దర్పాను చాటి చెప్పే అమరశిల్పిచెక్కినచెక్కడాలులేవు.

కోరమీసాలతో, క్రోధపూరిత దృక్కులతో ఆరడగుల ఖరీ రాజుల రూపాలు లేవు.

అతని చిత్రాల్లో వున్న వల్లా కనీసం పూటకు ఒక ముద్ద మెతుకులకు కూడా నోచు కోలేని అభాగ్య జీవుల ఆకలి చూపులు-తిండి లేక ఆకలి తీరక పోయినా ఒకరికొకరు తోడు వున్నందున రాత్రి పూట ఎవలో వదిగే ఆకలి మంటను కూడా ఆర్పివేసే కామజ్వాల ఫలితంగా పుట్టిన బిడ్డడు - తోకం అంటే పూలవనం అని అనుకొన్నట్లుగా నవ్వితే, ఆ నవ్వును చూసి మురిసిపోయి, ఆకలిని మరచి పోయే బీద తల్లులు - ఆకలితో ఏడ్చే పసి పిల్లలకు పాలు లేని రొమ్ము నందించి, ఆకలి కసితో ఆ పిల్లడు రక్తాలు కారేలా చీకినా, ఆ బాధకు సహించినా, ఆ బిడ్డడు ఆకలి తీరక ఏడుస్తుంటే ఆ బిడ్డ వంక అచేతనంగా చూస్తున్న మాతృమూర్తులు - అక్షర జ్ఞానం లేకపోయినా, లక్షణంగా ఉదయం లేచి పనికి పోయి చెమటలు జీవనదుల్లా ప్రవహించేలా కష్టించి పని చేసి, లెక్కల్లొచ్చిన గుమాస్తా యిచ్చిన తక్కువ డబ్బుల్తో డొక్కలు కన్పించే కడుపుల్తో ఇంటికి చేరి, ధనవంతులు కుక్కలకూ్కడా అందకుండా పారబోసే గంజి నీళ్ళను పాయసంలా తృప్తిగా త్రాగుతున్న అభాగ్యులు ... ఇలా చెప్పుకపోతే కొందరు పేరున్న పెద్ద రచయిత(తు)లు రాసే సూపర్ సైజు నవల తయారవుతుంది అతని చిత్రాల వర్ణన.

అతని పేరు సుందరం. పేరుకు తగ్గ అందం అతనికి లేదు. కానీ అతని మనసు వెన్నలాంటిది. ప్రతి విషయాన్ని నిశితంగా పరిశీలిస్తుంది....స్పందించి కరుణరసాన్ని కురి పిస్తుంది. అతనికి యవ్వనం ఉంది. కోరిక లున్నాయి. ఆ కోరికలను చల్లార్చే అంద మైన భార్య ఉంది. ఆమె అందాన్ని చూస్తుంటే అతని మనసు చలించదు. అతని మనసు చలిం చేది శోకరసమయ చిత్రాల్ని చూసినపుడే!

అతనికి ఉద్యోగం ఉంది. సామాన్యమైన గుమాస్తా ఉద్యోగం. అతని జీతం వివిధరకాల బ్రష్‌లకూ, రంగులకే వస్తుంది.

అతని చేతికి బ్రష్ వస్తే దానికి ప్రా[ణం] వస్తుంది. రకరకాల రంగుల్ని సమ[…] స్ఫూర్తితో కలిపి, ఆ రంగులకే కన్నీళ్లొచ్చే[…] చిత్రం గీస్తాడు.

వచ్చిన జీతం రంగుడబ్బాల పాలు చే[…] నపుడు భార్య మనసు బాధతో మూలుతుం[…] కానీ ఆ రంగుల్తో భర్త వేసిన చిత్రా[…] చూస్తే ఆమె ఒళ్లు జలదరిస్తుంది. ఆ చి[…] ల్లోని మనుషుల్ని చూస్తుంటే ఆమెకు ఏ[…] తెలియని బాధ జనిస్తుంది...ఆమెకు భర్త ఒ[…] మహా తపస్విలా కన్పిస్తాడు.

అంతకుముందు చిత్రాలు వేయడం [...] అనుకునేవాడు. దాన్ని అమ్మడం అంటే కన[…] బిడ్డను అమ్మినట్లే బాధపడేవాడు. ఒక క[…] కారుడు తన కళను అమ్ముకుంటే కళామత[…] "కాటుక కంటినీరు చనుకట్టు పయిఁబడ" ఏ[…] స్తుందేమో అని అనుకునేవాడు.


కానీ ఒకసారి జీతాలందిన మరునా[…] రంగుడబ్బాలు కొని ఇంటికి తెచ్చాడు. త[…] ఇంటిదగ్గర పాలవాడు, నీళ్ళవాడు, కిరా[…] కొట్టువాడు, మంగలి, చాకలి వంటి నిత్యా[…] సర మనుష్యులు ఉన్నారు. రాగానే అంద[…] ఒక్కుమ్మడిగా అడిగారు. తనచేతిలో చి[…] తప్ప ఏమీలేదు. వాళ్ళన్న మాటలు శూలా[…] గుచ్చుకున్నాయి. మనసంతా కకావికల[…] పోయింది. కోపం ఉవ్వెత్తున లేచింది.

గదిలోకి వాయువేగంతో వెళ్ళాడు. అం[…] అతను వెళ్ళినవైపుకే ఆశ్చర్యంగా చూస్తో[…] మరు నిమిషంలో తిరిగి బయటకు వచ్చా[…] భార్య ఆశ్చర్యంగా చూసింది. ఆ మధ్[…] వ్రాసిన అయిదు క్రొత్త చిత్రాలు [...] కొచ్చాడు. అందరూ వాటివంక చూసార[…]

మీకివ్వాల్సిన బాకీకి నేను రాత్రింబ[…] కష్టపడి వ్రాసిన ఈ చిత్రాల్ని తీసుకొ[…] మీ బాకీ జమకట్టుకోండి అన్నాడు విసురుగా[…]

ఒకళ్ళముఖాలొకళ్ళు చూసుకున్నా[…] అందరూ కలసి కాలే కడుపుల, రాలే బ[…] కుల, విలువలేని మనుష్యులు ఉన్న ఆ చిత్రా[…] వంక చూసారు. ఆ తరువాత సుందరం వ[…] చూసారు.

లాభం లేదు ప్రభూ! వీడు పూర్వాశ్రమంలో సిటీబస్సు కండక్టరు!!




తరువాత అందరూ నవ్వారు....ఒక్కుమ్మ డిగా నవ్వారు....

నవ్వి అలసిపోయారు....

ఆ నవ్వుకు సుందరం మనసు అందమైన చిత్రంమీద పెయింట్ ఒలిగిపోయినట్లుగా తయారయ్యింది. బ్రతికి ఉన్న శవానికి నిప్పంటించినట్లన్పించింది.

వాళ్ళింకా నవ్వుతూనే ఉన్నారు.

ఏదో అన్నారు...వికటంగా మరో నవ్వు నవ్వారు. ఆ నవ్వుతో అతని చిత్రాల వెల కన్పిస్తుంది.

అప్పులు వచ్చే నెలకు వాయిదా వేసి వెళ్ళి పోయారు.

వెలవెల బోయినట్లుగా ఉన్న ఆ చిత్రాల వంక అమాయకంగా చూసాడు. ఎందుకో అతని కళ్ళవెంట రెండు కన్నీటి చుక్కలు రాలిపడ్డాయి.

ఆ కన్నీటి చుక్కలు విసురుగా అన్నాయి- "నువ్వు కష్టపడి రాసిన చిత్రాలు అమ్మడానికి కూడా ఉపయోగపడలేదు చూసావా?" అని.

అప్పుడు సుందరం గుండె మండినట్లయ్యింది.

ం ం ం

అతని ఎదురుగా ఒక చిత్రం ఉంది.

ఆ చిత్రంలో—పొద్దస్తమానూ కండలు కరగించి చీకటి పడేవేళ డొక్కలు పైకివచ్చిన కడుపుతో, పెరిగిన గడ్డంతో చెదరిన జుత్తుతో వస్తున్న ఒక మానవాకారం, అతని జీవిత మోడును లతలా అల్లుకొని ఎండిపోతున్న అతని భార్య - ఒకవైపు భర్తపై ప్రేమానురాగాలు ఆతడి స్థితిని చూసి కన్నీటితో తడిసి పోగా, మరోవైపు ఈ పూట గంజినీళ్ళకు కాసులు తెసున్నాచో, లేదో అన్న సంశయంతో, గుడిసె ముందు కూర్చొని చూస్తుంది. ఆకలి రాక్షసిని చూసి దడుసుకొని, ఒకొళ్ళ నొకళ్ళు బాధగా కౌగలించుకోగా, ఆ బాధను మరిపించే ఏదో మరో బాధ వాళ్ళను ఆవహించగా పుట్టిన బిడ్డడు ఆమె మోకాలికి ఆనుకొని, రోజూ రాత్రివేళ తనను ప్రక్కలో పడుకోబెట్టుకొని ముద్దులవర్షం కురిపించే మనిషి వసున్నాడన్న సంతోషంతో రెండు చేతులనూ తపాతపా కొట్టుకుంటూ కేరింతలు కొడుతున్నాడు.

ఆ చిత్రాన్ని చూసుకుంటూ ఏవో కలలు కంటున్నాడు సుందరం. అతని కలలు పండితే నెలబాకీలు తీరిపోతాయి. పెళ్ళై రెండు సంవ

త్సరాలైనా తను భార్యకు ఒక మంచి చీరైనా కొనలేదు. తన కలలు నిజమైతే తను కొనిచ్చిన చీరను భార్యకు గర్వంగా సమర్పించి చిరునవ్వు మిళితమైన ఆమె ముఖారవిందాన్ని చూసి తను ఆనందపడవచ్చు....

ఇలా ఎన్నో కలలు...

ఆ కలలు పండేరోజు రేపే రానున్నది.

ం ం ం

చిత్రకళా ప్రదర్శన ముగిసిపోయింది. సుందరంలో నిన్నటివరకూ చిగురించిన ఆశ సమసిపోయింది. అతని గుండె ఆవేదనతో బరువైపోయింది.

ఆ గది చీకటిగా ఉంది, కరెంటు లేక కాదు... ఆ ఇంటి మనుషుల మనసుల్లో కాంతి లేక.

ఆ చీకట్లో కూర్చొని సుందరం ఏడుస్తున్నాడు. చిత్రకళా ప్రదర్శనలో తన చిత్రం ఓ మూల, తన బతుకులాగే వెలిగీ వెలగని బల్బు వెలుగులో మసక మసకగా కన్పిస్తుంది. ఆ చిత్రం దగ్గరకు వెళ్ళి చూసిన వారు గానీ, బయట అభిప్రాయసేకరణ పుస్తకంలో తన చిత్రం గురించి ప్రస్తావించినవారు గానీ లేరు. అది తలచుకొని ఇన్నాళ్ళూ తను చేసిన కృషికి ఫలితం ఇదేనా? తనలో ఉన్న కళకు విలువ లేదా? అని వాపోతున్నాడు. కళ్ళు ఎర్రగా, అలసినట్లున్నాయి.

మరు నిముషంలో లైటు వెలిగింది. చటుక్కున తలెత్తి చూసాడు.

ఎదురుగా సౌజన్య, ఆదోలా చూసింది.

ఆ చూపును చూసి "నన్ను హేళన చేయడం లేదు గదా!" అనుకున్నాడు.

కానీ వెంటనే "లేదు ... నా సౌజన్య అలాంటిది కాదు...." అనుకున్నాడు.

ఆమె కళ్ళనే పరికించి చూస్తున్నాడు.

ఆమె దగ్గరకు వచ్చింది.

ఆమె చేతిలో మంచినీళ్ళ గ్లాసు....అందించింది.

అందుకొని గటగటా త్రాగాడు.

ఆమె అతని ప్రక్కగా కూర్చొంది.

"బాధ పడుతున్నారా?"

"ఆ ప్రశ్నకు అదోలా చూసాడామె వైపు. ఆ చూపులో ఏదో విరక్తి.

"లేదు....సిగ్గు పడుతున్నాను...."

"సిగ్గెందుకండీ? మీ చిత్రానికి ప్రైజు రాలేదనా?"

"ప్రైజు రాలేదని కాదు ... విలువ లేదని ..."

"విలువెందుకు లేదండీ? కళ అన్నది విలువ కట్టలేనిది. మీ చిత్రాలు యీ సమాజానికి ప్రతిబింబాలు. వాటికి ప్రైజులు రావు పేరున్న కళాకారులు ఏ గీత గీసినా అది ఎందరికో పెద్ద కళా ఖండంలా అపిస్తుంది. మీ చిత్రాలకు కూడా పేరు, గుర్తింపు వచ్చే రోజు వస్తుందండీ! ఒక సారి ఓటమి పొందినప్పుడు పట్టుదల పెరగాలి గానీ, ఇలా బాధ పడకూడదు" అంది సౌజన్య.

ఆమె మాటలకు సుందరం అదోలా నవ్వుకున్నాడు.

అంతలో సౌజన్యకు ఏదో గుర్తుకొచ్చింది. అంతలోనే ఆమెలో ఆనందం పెల్లుబికింది. "రేపు మన పెళ్ళి రోజండీ! ... .... మీకు గుర్తుందా?"

ఆ మాట విన్నంతలోనే సుందరంలో కూడా ఆనందం పొంగింది.

కానీ .... అంతలోనే జావకారి పోయాడు.

"పెళ్ళి రోజు .... రేపు పెళ్ళి రోజు ... ఈ విషయం సౌజన్య ఎంత ఆనందంగా చెప్పింది? కానీ .... తనెలా ఆనందించగలడు? పెళ్ళి రోజని మురిసిపోతున్న భార్యకు కనీసం ఓ చీరైనా కొనలేని పరిస్థితిలో, తన అసమర్థతకు సిగ్గుపడుతూ తనెలా ఆ రోజూనూహించుకొని ఆనందించలడు?" తనలో తనే అనుకున్నాడు.


అంతలో ఎవరో తలుపు తట్టిన శబ్దం విన్పించింది.

సౌజన్య వెళ్ళి తలుపు తీసింది.

ఎదురుగా చక్రపాణి. "రండి" అని వంట గదిలోకి వెళ్ళిపోయింది.

"సుందరం బాగున్నావా? సారీరా! సాయంత్రం నుండి వద్దామనుకుంటున్నాను....






కానీ ఎవరో ఒకరు అడ్డువస్తూనేవున్నారు..." అంటూ కూర్చున్నాడు.

"కంగ్రాట్యులేషన్స్!" అన్నాడు సుందరం.

"థాంక్స్! సుందరం! నువ్వు రాసిన చిత్రమేదీ?"

"ఎందుకు? చూసి నవ్వడానికా?"

"ఛ! అలా ఎందుకనుకుంటావురా? చిత్ర ప్రదర్శనలో నీ చిత్రాన్ని చూసాను .... చిత్రం చాలా బాగుంది ... నీ కోసం వెయిట్ చేస్తే, ఎవరో వచ్చి నన్ను తీసుకు వెళ్ళిపోయారు ...."

"బిజీ చిత్రకారుడివి కదరా!"

ఔనా! బిజీ చిత్రకారుడ్నే ... కానీ నీ చిత్రాల సాటి రావురా నా చిత్రాలు"

"ఎందుకురా! ఇన్‌ఫీరియర్ ముసుగు కప్పుకుంటావ్?"

"ఇన్‌ఫీరియారిటీ కాదురా! నేను చెప్పేది నిజం. న్యాయంగా చూస్తే నీ చిత్రానికే ప్రైజు రావాలి. కానీ .... నా కొచ్చింది .... కారణం నా చిత్రాల్ని చూసి కాదు. నా కున్న పేరును చూసి. నీ కెన్నో సార్లు చెప్పాను.... నా మాట విన్లేదు ...."

"వన్ మినిట్, వస్తానుండు ...." అని చెప్పి లోపల కెళ్ళాడు.

చక్రపాణి పెద్ద పేరున్న చిత్ర కారుడు. ఈ రోజు జరిగిన చిత్రకళా ప్రదర్శనలో అతనికే మొదటి బహుమతి వచ్చింది.

ఎదురుగా కన్పిస్తున్న చిత్రాన్ని చూస్తూ వుండిపోయాడు చక్రపాణి.

ఆ చిత్రంలో కదలికలు, భావన అతడ్ని ఆశ్చర్యపరచాయి. అందులో దాగి వున్న భావం, ఏదో బాధ చక్రపాణిని కదిలించాయి.

సుందరం, చక్రపాణి ఇద్దరూ ఒకే చోట చిత్రకళను అభ్యసించారు. కానీ సుందరం మొదటి నుండి నిమ్న వర్గాల్లో వున్న బాధలు స్పష్టంగా గోచరింపజేసే చిత్రాల్నే వ్రాసేవాడు.

"ఊ చెప్పరా!" అని వచ్చి కూర్చున్నాడు సుందరం.

అతని ముఖంలో ఏదో బాధ, చికాకు కన్పించాయి చక్రపాణికి.

"ఏం చెప్ప మంటావురా! ఎప్పుడూ చెప్పేదే కదా! నువ్వు నీ ఒరవడినిమార్చుకో. చిత్రాల్లో ఎన్ని భావాలు ప్రకృతి సిద్ధంగా వున్నా, ఇప్పుడు వాటికి విలువ లేదురా

మన దేశంలో ధనవంతులున్నారు. ధనవంతులకు కావాల్సింది అర్ధనగ్న చిత్రాలు. ఇళ్ళల్లో అర్ధనగ్న చిత్రాల్ని తగిలించడం యిప్పుడో పెద్ద సాంప్రదాయం అయిపోయింది. అటు వంటి పెద్ద వాళ్ళను మెప్పించే నగ్న చిత్రాల్ని పెయింట్ చేసే డబ్బు వర్షంలా కురుస్తుంది, దాంతో పాటూ పేరు కూడా వస్తుంది...."

"డబ్బు కోసం అసభ్యంగా అలాంటి చిత్రాలు గీస్తామా?"

"అసభ్యం ఎవరికిరా? నీకు, నీ లాంటి చాలా కొద్ది మందికి. బొజ్జ పెరిగిన పెద్ద మనుషులు డొక్కలు కన్పించే మనుష్యుల చిత్రాల్ని వాళ్ళ అందమైన గదుల్లో అలంకరించుకోరు! పేరొచ్చేదీ, డబ్బొచ్చేదీ వాళ్ళకు నచ్చే చిత్రాలతోనే! పేరు, డబ్బు రాగానే నువ్వే గీత గీసినా గొప్పే! సమాజంలోకి వెళ్ళకుండా, ఓ గదిలో కూర్చొని ఓ బీదవాడ్ని ఊహించి ఒక చిత్రం గీస్తే నీకు "అభ్యుదయ చిత్రకారుడు", నీ చిత్రాలకు "సమాజానికి దర్పణాలు" అన్న బిరుదులెన్నో వస్తాయి. ఆ తరువాత పత్రికల్లో కూడా చిత్రాలు వెయ్యొచ్చు.

పూర్వ మహారాజులు శిల్ప, చిత్ర కళాకారుల్ని పోషించి ఎన్నో చిత్రాల్ని వాళ్ళ అభిరుచికి తగ్గట్టుగా వేయించుకొనేవారు. ఆ రాజుల అభిరుచుల మేరకు ఎలాంటి చిత్రాలనైనా అప్పటి చిత్రకారులు వేసేవారు. అంతటి మహా కళాకారులు తమ కళను అమ్ముకున్నట్టే అనుకుంటే కళలు ఇంతగా ఎదిగేవి కావు. ఇప్పుడు అలా పోషించేవారు లేరు. దానికోసం మనం గుర్తింపు పొందడానికి ఎవరినో కొంతమందిని ఆశ్రయించి వాళ్ళ అభిరుచులకు తగ్గట్టుగా మనం చిత్రాల్ని వేయాలి.

నేనెలా పైకి రాగలిగానంటావ్? ఒక మోడల్ గరల్‌ని పిలిచి ఆమె ముఖాన వంద రూపాయలు పారేసి వివిధ కోణాల్లో అర్ధనగ్నంగా చిత్రాలు గీసి ధనవంతుల కళ్ళ ముందుంచితే వాళ్లు మనకు వేలు గుమ్మరిస్తారు... తెలుసా? ఈ కన్నీళ్ళ చిత్రాలు గీసి నీ జీతం డబ్బులు వృధాగాఖర్చు చేసేకన్నా నా దారి నాచరించు. పైకి వస్తావ్! పైకి వచ్చాక ఈ రకం చిత్రాలు వెయ్యి ... మంచి పేరు వస్తుంది...." అన్నాడు.

సుందరం మౌనంగా అలా ఉండిపోయాడు.

"ఒరే సుందరం! నువ్వలా ఉంటే నేను చూడలేనురా! నా మాట విను. నేను పెద్దపెద్ద వాళ్ళను పరిచయం చేస్తాను. నీకు కాస్త చేయూత నందిస్తే నువ్వు నా కంటే గొప్ప వాడివై పోతావ్! మంచి చిత్రకారుడిగా, నగ్న చిత్రాల్ని గీయడం మొదట బాధన్పించినా, నువ్వు పైకొచ్చాక ఈ సమాజంలోని కుళ్లను వెలికి తీసి అందరికూ చూపించే అవకాశం వస్తుంది. అప్పుడు నీ చిత్రాలకు సరైన విలువుంటుంది.

సాన పట్టాకనే కత్తిజోరుగా తెగుతుంది...

మెరుగు ద్దిన తరువాతే బంగారు అందంగా ఉంటుంది....

ఈ రోజు నువ్వు ఓమూల తుప్పుపట్టిన కత్తిలా ఉంటే నీలో భావోద్వేగం. చేతి నైపుణ్యం అడవిని గాచిన వెన్నెల్లా ఉంటుంది. ఏ కళాకారుడికైనా ముందు గుర్తింపు ఉండాలి. గుర్తింపు లేనిదే ఎవ్వరూ పైకి రాలేరు" ఆవేశంగా చెప్పుకుపోతున్నాడు చక్రపాణి.

అంతలో సౌజన్య రెండు గ్లాసుల్తో మంచి నీళ్ల తెచ్చింది.

చక్రపాణి అందుకొని త్రాగాడు.

"ఈ బీదస్నేహితుడు అంతకంటే ఈయలేడురా!"

"నోర్మూయరా! పెద్దపెద్ద మాటలు మాట్లాడకు, అభిమానంతో ఇచ్చింది ఏదైనా ఒక్కటే!"


సుందరం చిన్నగా నవ్వాడు.

"వస్తానా!" అని లేచాడు చక్రపాణి.

వెంటనే గుమ్మం వరకూ వెళ్ళాడు సుందరం.

చక్రపాణి కారు డోర్ తెరచి "వస్తాన్రా నే చెప్పిందిమరచిపోకు....మళ్ళా నాకుఏదోటి






చెప్పాలి, నాకు ఫర్‌గా ఉంటావనే అనుకుంటున్నాను...." అని కారు స్టార్టు చేసాడు.

కారు వీధి మలుపు తిరిగే వరకూ అలాగే చూస్తూ వుండి పోయాడు సుందరం.

ఎంత పెద్ద పేరున్నా, ఎంత డబ్బున్నా స్నేహితునిగా, తోటి చిత్ర కారుడిగా గర్వం. దర్పం లేకుండా ఏ భావం లేకుండా తనా చరించిన పద్ధతుల్ని ధైర్యంగా చెప్తున్నాడంటే, చక్రపాణి చూస్తుంటే సుందరానికి వింతగా అన్పించింది.

కానీ .... ...

సుందరానికి పిచ్చిగా వుంది .... గదిలోకి వచ్చి మంచం మీద కూర్చున్నాడు.

"ఛీ! వచ్చిన అంత మంచి స్నేహితునికీ, [illegible]ంతునికి ఎట్‌లీస్టు కాఫీయైనా ఈయలేక పోయాను ... తన జీవితం ఏమిటిలా మారింది. మానవుని కుండాల్సిన కనీసపు [illegible]నందమైనా లేక పోయిందేం? ఏంచేయాలి? [illegible]నేం చేయాలి?

సుందరం ఏదో ఆవేశం, ఆక్రోశం...... పిచ్చి, ఉద్రేకం .......

మరో వైపు నుండి ఆలోచిస్తే ........ రేపు తన భాగస్వామితో తను కలిసిన మధురమైన మొదటి రోజు ....... జీవితంలో మరో అందమైన మలుపు ....... కానీ ఆ మలుపులో ఆమెకు ఎదురైనవి ఏమిటి? నిరాశ, నిస్పృహ, .... తన అసమర్థత .... అవివేకం! .... అంతే!

ఎదురుగా ఎన్నో చిత్రాలు ....రంగులు.... బ్రష్‌లూ ... కళ .... తను కష్టపడి నేర్చుకున్న కళ .... నేర్పున్న కళ .... విలువ లేని కళ ....

తను కళకు ఎన్ని మెరుగులు దిద్దుతున్నా, ఆ కళ తనకు మాత్రం వెలుగునీయడం లేదు ....

ఇలా ఎన్నో రకాల ఆలోచనా తరంగాలు సుందరాన్ని పూర్తిగా ముంచేసాయి.

○ ○ ○

మరునాడు సుందరం ఎక్కడికో హడావుడిగా బయలుదేరాడు ...

వెనుక ముందు లాలోచించలేదు ....

మంచి చెడ్డల్ని దృష్టిలో వుంచుకొన లేదు ....

సాయంత్రమయ్యే సరికి ఇంటికి వచ్చాడు.

ముఖం కాస్త అలసినా, ఆనందం ఆ అలసటను కప్పివేసింది.

చేతిలో ప్యాక్ సౌజన్య కిచ్చాడు.

ప్యాక్ విప్పి చూసింది .... పాల నురుగు లాంటి తెల్లని చీర ....

ఆ చీర వైపు ఆశ్చర్యంగా చూసింది ...

ఆమెలో కాంతికి సుందరం పొంగి పోయాడు.

"ఎక్కడిదండీ చీర ?" సౌజన్య ప్రశ్న !

"...అదేం ప్రశ్న సౌజన్యా! ఇదే కాదు, ...ఎన్నో మరెన్నైనా తెసాను...మగాడిగా, నీకు భర్తగా నేనెన్నైనా తేగలను ... ఐనా ఇంతటి ఆనంద సమయాన, మన తొలి సంగమపు గుర్తు రోజున ఇంకేమీ అడగకు" అని ఆనందంగా బాత్రూమ్ వైపు నడిచాడు.

సౌజన్యకేమీ అర్థం కాలేదు.

రాత్రి ఎనిమిది గంటలయ్యింది...

సుందరం కుర్చీలో కూర్చొని కిటికీలోంచి కన్పించే చంద్రునివైపు చూస్తున్నాడు.

ఈరోజు అతనిలో ఏదో మెదులుతూంది.

తనేదో మారిపోతున్నా డన్పిస్తుంది....

తను చేసింది తప్పేమో అన్పిస్తుంది....

కానీ ఆ మరుక్షణంలో తనే అనుకున్నాడు.

కాదు....తను చేసిందేం తప్పు కాదు.... ఒకొకప్పుడు నిలబడి నీళ్ళు త్రాగితేనే మంచి దనుకున్నాడు....కానీ....త్రాగే నీళ్ళెవరివైనా, నిలబడికి స్థలం మాత్రం ఎవరిదో ఒకరి దయ్యేది! .... వాళ్ళు తమ స్థలంలో నిలబడ నీయనప్పుడూ ఎక్కడా నిలబడ లేడు ... పరుగెత్తుతూనే పాలు త్రాగాలి....

మంచో, చెడో తన అసమర్థత బహిర్గతం కాని విధంగా సమర్థించుకున్నాడు.

సుందరమే కాదు ... ఏ కళాకారుడైనా, ఎంత సమర్థుడైనా – ఓపిక లేనప్పుడు, రాజ మార్గం వెంట తను నడిస్తే ప్రాణం పోతుంద నుకున్నప్పుడు – తప్పకుండా అడ్డ దారి లోంచే గమ్యం చేరుకుంటాడు .... అలా .... ఎంతో మంది ఆ అడ్డు దార్లోంచే నడుస్తున్న ప్పుడు కొన్నాళ్ళకు, కొన్నేళ్ళకు ఆ దారే శుభ్రపడుతుంది ... అందంగా, సునాయా సంగా నడవ గలిగే దారి ఔతుంది ...

.... అప్పుడందరూ ఆ దారి వెంట నడవక మానరు ....

...ఇప్పుడుసుందరం అనుసరిస్తున్నదారి-అడ్డదారి - ఇప్పటికే అందంగా, సునాయా సంగా నడిచే దారయ్యింది ....

ముక్కు చూపమంటే తల చుట్టూ చేయి తిప్పి చూపించే వాళ్ళను 'వెర్రివాళ్లు' అని మన పెద్దలే అన్నారు!

సుందరం వెర్రివాడు కాదు ....

సుందరం తెచ్చిన తెల్లని చీరలో పాలరాతి విగ్రహంలా వచ్చి నిలబడింది సౌజన్య .... ఆమె చేతిలో పాల గ్లాసు ....

నవ్వుతూ అందుకొని సగం త్రాగి సగం సౌజన్య కిచ్చాడు.

సౌజన్య ఆ పాలు త్రాగింది.

సౌజన్య భుజం మీద చేయివేసి మంచం వద్దకు నడిపించాడు.

ఇద్దరూ స్వీట్లు తిన్నారు. నవ్వుకున్నారు.

కొంతసేపు నవ్వుల్లో కరిగిపోయి, ఆనం దపు సంద్రంలో కలిసిపోయారు.

"సౌజన్యా!" మెల్లగా పిలిచాడు సుంద రం.

"ఊ!" మత్తుగా కళ్లు విప్పి చూసింది సుందరం వైపు.

"నేను పెద్ద చిత్రకారుడిగా, ఎక్కడ చూసినా నేనే, ఎక్కడ విన్నా నేనే ఐపోతే నువ్వేమనుకుంటావ్?"

"ఏమనుకుంటాను? మావారంత సమర్థులు ఇంకెవరూ లేరనుకుంటాను..."

"ఐతే నేనిప్పుడు అసమర్థుడ్ననా నీ ఉద్దే శం?"

"అయ్యో! నా ఉద్దేశం అది కాదండి..." గాభరాగా అంది సౌజన్య.

"పిచ్చి సౌజన్యా! అంత బెంబేలు పడిపోతా వేం? చాలా కరెక్ట్‌గా చెప్పావ్? ఏ స్త్రీ అయినా తన భర్త పేరు మార్మ్రోగుతుంటే తన భర్తంత సమర్థుడు ఇంకెవరూ లేరని అనుకుం టుంది....ఆ భర్త సమర్థుడు కావడానికి తను చేయగలిగినదంతా ఆమె చేస్తుంది...ఔనా?"

"......." సౌజన్యకేమీ అర్థం కాలేదు.

ఆమె ముఖం చూసి సుందరం చిన్నగా నవ్వుకున్నాడు.

"సౌజన్యా! నేను మారిపోయాను...కొద్ది రోజుల్లో పెద్ద చిత్రకారుడిగా మారిపోతాను... అప్పుడు నువ్వు ప్రఖ్యాత చిత్రకారుడు సుంద రం శ్రీమతివి....అంటే....మిసెస్ సుందరా నివి...." అని గట్టిగా ముద్దు పెట్టుకున్నాడు.

ఆ తరువాత "సౌజన్యా! నువ్వు నాకో సాయం చేయాలి...."

"ఏమిటండీ?"

"ఔను సౌజన్యా ! నువ్వు నాకు ప్రేరణ కావాలి .... నీ నవ్వుకు నా కుంచె పులకిం చాలి .... నీ అందానికి, నీ అవయవ సౌష్ఠ వానికి నా కుంచె పరుగులు తీయాలి .... రంగులన్నీ వాటంతటవే కలిసిపోయి ఓ రంగుల రంభలా తయారవ్వాలి ..."

"ఏమండీ ! మీరేనా ఆ మాట లంటు న్నది ..."

"ఔను సౌజన్యా ! నేనే ! నీ సుంద రాన్నే ! ఇన్నాళ్ళూ నా మనసును ఏదో మూసేసింది ... కానీ అది వట్టి పిచ్చిదని, అది నా జీవితానికే చిచ్చనీ, నా జీవితాన్ని మోడుగామారుస్తున్న విషపు పురుగనీఅప్పుడు తెలియలేదు ... చూడు .... నీ వాలు చూపులో, సోగ కళ్ళల్లో, వంపు సొంపుల్లో నేనెలా ఎదిగిపోతానో ! రా సౌజన్యా !" అని ఆమె పైటను పూర్తిగా ప్రక్కకు తొల గించాడు.

ఆమె అందానికి ఓ బ్రష్ గభాల్న ఓ రంగులో మునిగి సర్రున కదిలింది.

అంతే !

పరిస్థితులకూ, సమాజ స్థితి గతులకూ, మానవ నైజాలకూ గురియై మరో మంచి కళాకారుడు దిగజారి పోతున్నాడని తెలిసి కళామ తల్లి "చాటుక కంటినీరు చను కట్టు పయింబడ" భోరున ఏడ్చింది — ✳


మీరు చదివారా?

| | | | |
|---|---|---|---|
| నందుల సుశీలాదేవి నవలలు | | జొన్నలగడ్డ అరుణ | |
| అమృత హస్తం | 9-00 | వెలుగుతీరాలు | 8-00 |
| (ఆంధ్రజ్యోతి వీక్లీ సీరియల్) | | అన్ని షాపుల్లోనూ దొరుకతాయి. | |
| సరళీస్వరాలు | 8-00 | లేదా 1 రూపాయి తగ్గించి మనియార్డరు | |
| చిగురాకులు | 6-00 | చేయండి ఆ రూపాయికి వి.పి.పి.లో | |
| శ్రావణమేఘాలు | 6-00 | వంపుతాము. | |



డీలక్స్ పబ్లికేషన్స్, ఏలూరు రోడ్, విజయవాడ-2